GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID: sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout's, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
# క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
గురువారం 26-3-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్





నిఘా వ్యవస్థ నిద్రిస్తే...... క్రైమ్ మిర్రర్ కాపు కాస్తుంది.

## ప్రాణం పోసే చెట్లనే..
# ప్రాణం తీస్తున్నారు...!

**కొంగర కలాన్‌లో కన్నీరు పెడుతున్న కల్పవృక్షలు**

- చెట్లు పెంచడం ఎందుకు...పెద్దగా పెరిగాక నరికివేయడం ఎందుకు...?
- రావిర్యాల నుండి కొంగర కలాన్ వెళ్ళే ప్రధాన రోడ్డులో చెట్లను నరికివేయిస్తున్న విద్యుత్ అధికారులు
- లక్షల రూపాయల ప్రజా ధనాన్ని వృధా చేస్తున్న పట్టించుకొని వైనం
- చెట్లను నరికి రోడ్డుపై పడేయడం పై ఇబ్బందులు పడుతున్న వాహనదారులు
- చెట్లను నరికివేయిస్తున్న విద్యుత్ అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్..!

**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్)**

శంషాబాద్ జోనల్ కొంగరకలాన్ 54 వ.వార్డులో కరెంట్ తీగల కింద చెట్లను పెట్టి అడ్డు వస్తున్నాయని నరికివేయడం పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు ప్రతి ఒక్కరూ ఒక్క చెట్టును పెంచాలని ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్న కనికరించని విద్యుత్ అధికారులు చెట్లను నరికివేయడం పై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ప్రాణవాయువు నిచ్చే చెట్లనే నరికివేయడం పై చేసేవారు కంట తడి పెడుతున్నారు. కరెంట్ తీగల కింద చెట్లను పెట్టించేవారు ఎవరు...? పెద్దగా పెరిగాక నరికించి వేయించేదెవరని ఆగ్రహించుకుంటున్న ప్రజలు . రావిర్యాల నుండి కొంగరకలాన్ వెళ్లి ప్రధాన రోడ్డులో చెట్లను నరికి వేసి రోడ్డులో పడివేయడం వగదారులకు ఇబ్బందిగా మారింది.రాత్రి వేళల్లో కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని వాహనదారులు మండిపడుతున్నారు.వెంటనే చెట్లను నరికివేసి రోడ్డుకు అడ్డంగా వేసి వాహనదారులను ఇబ్బందులు పెడుతున్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రజారోగ్య పరిరక్షణే ప్రధాన లక్షం



**14-15 ఏళ్ల బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ తప్పనిసరి వేయించాలి**

- గర్భాశయ క్యాన్సర్ నివారణకు కీలక అడుగు
- జిల్లాలో వేగవంతమైన వ్యాక్సినేషన్ డ్రైవ్
- తల్లిదండ్రుల్లో అవగాహన పెంపుపై దృష్టి
- పీహెచ్‌సీల ద్వారా వ్యాక్సిన్ అందుబాటులోకి
- స్కూల్ బాలికల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ
- డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ అమలు వేగవంతం
- వైద్య శిబిరాలతో ముందస్తు గుర్తింపు
- మిషన్ మోడ్‌లో పూర్తి చేయాలన్న కలెక్టర్ ప్రావీణ్య ఆదేశం

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 25:**

గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణలో కీలకమైన హెచ్‌పీవీ వ్యాక్సిన్‌ను జిల్లాలోని 1415 సంవత్సరాల బాలికలందరికీ మిషన్ మోడ్‌లో అందించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య వైద్య అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో హెచ్‌పీవీ వ్యాక్సిన్ అమలు, మహిళా స్వయం

మిగతా 2లో

# ట్రాఫిక్ నియమాలే ప్రాణ రక్షణకు మార్గం

- "అరైవ్ అలైవ్2026"తో రోడ్డు భద్రతపై అవగాహన
- ట్రాఫిక్ నియమాలే ప్రాణ రక్షణకు మార్గం
- హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరి: ఎస్పీ సూచన
- మద్యం సేవించి డ్రైవింగ్‌కు నో చెప్పండి
- జిల్లా వ్యాప్తంగా పోలీసుల అవగాహన కార్యక్రమాలు
- యువతలో రోడ్డు భద్రతపై చైతన్యం
- మొబైల్ వాడుతూ డ్రైవింగ్‌కు కఠిన హెచ్చరిక
- సిగ్నల్స్ పాటిస్తేనే ప్రమాదాల నివారణ
- రోడ్డు ప్రమాదాలపై అప్రమత్తత అవసరం
- ప్రతి వాహనదారుడి బాధ్యత ట్రాఫిక్ నియమాలు



3లో

# "కార్మికులకు అన్యాయం జరిగితే సహించేది లేదు"

కూకట్ పల్లి, మార్చి 25 (క్రైమ్ మిర్రర్) : కార్మికులకు అన్యాయం జరిగితే సహించేది లేదని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గోపన్నపల్లి తండా ఇండస్ట్రీ ఏరియా" రెడీమిక్స్ కంపెనీ"లో అజిత్ కుమార్ సింగ్ సెక్యూరిటీ వర్కర్ గా గత కొన్ని సంవత్సరాలుగా పని చేస్తున్నారు. ఏమి కారణం లేకుండా అజిత్ కుమార్ సింగ్ ని, డ్యూటీలో నుంచి తీసివేయడం జరిగింది. రెడీమిక్స్ సెక్యూరిటీ వర్కర్ అజిత్ కుమార్ సింగ్ కి సెప్టెంబర్, అక్టోబర్ రెండు నెలల వేతనం మొత్తం 32000/- వేల "పిపిఎల్ ప్రైవేట్ లిమిటెడ్" కంపెనీ వాళ్ళు ఇవ్వాల్సి ఉండగా ఆ డబ్బులు ఇవ్వకుండా, ఏదో రకంగా నిర్లక్ష్యం చేస్తూ కాలయాపన చేసుకుంటూ అజిత్ కుమార్ సింగ్ ని. అజిత్ కుమార్ సింగ్ రెడీ మిక్స్ సెక్యూరిటీ వర్కర్ కి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి కార్మిక మిత్రుల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి అతని గురించి తెలుసుకొని రవి కార్యాలయం వద్దకు వెళ్లి సెక్యూరిటీ అజిత్ కుమార్ సింగ్ కి జరిగిన అన్యాయం చెప్పుకున్నారు. ఆ తర్వాత వెంటనే స్పందించిన, రవి



హుటాహుటిన, "శేర్లింగంపల్లి గోపన్నపల్లి తాండ రెడీమిక్స్ కంపెనీ దగ్గరికి వెళ్లి సెక్యూరిటీ వర్కర్ కు రావలసిన వేతనం గురించి పలుమార్లు చర్చించి, అజిత్ కుమార్ సింగ్ కి మొత్తం సెప్టెంబర్, అక్టోబర్ రెండు నెలల వేతనం మొత్తం 32000/- వేల రూపాయలు పట్టించుకోలేదు. అజిత్ కుమార్ సింగ్ సెక్యూరిటీ వర్కర్ మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన బి ఆర్ టి యు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి కి మా తరపున, మా కుటుంబ సభ్యుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కళాశాలలు ఉల్లంఘనలను వ్యతిరేకిస్తే కఠిన చర్యలు



కూకట్ పల్లి, మార్చి 25 (క్రైమ్ మిర్రర్) : తెలంగాణ రాష్ట్రంలో ప్రకటించిన వేసవి సెలవుల సమయంలో కళాశాలలు ఏ విధమైన రెగ్యులర్ క్లాసులు, ప్రత్యేక కోచింగ్ లేదా రెండవ సంవత్సరం బ్రిడ్జ్ కోర్సులు నిర్వహించడం పూర్తిగా నిషేధం అని ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకుడు గొల్ల జాన్ తీవ్రంగా హెచ్చరించారు. తెలంగాణ ఎన్ఎస్యుఐ తరపున గొల్ల జాన్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ కుందన్ యాదవ్‌తో కలిసి అకాడమిక్ జాయింట్ సెక్రటరీ కె. వసుంధరా దేవి కి వినతిపత్రం సమర్పిస్తూ, ఇంటర్మీడియట్ బోర్డు నియమాలను బహిరంగంగా ఉల్లంఘిస్తున్న కళాశాలలపై తక్షణ కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఎంసెట్ కోచింగ్ పేరుతో, రాబోయే విద్యా సంవత్సరానికి సిద్ధం చేస్తున్నామనే నెపంతో, కొన్ని కళాశాలలు మొదటి, రెండవ సంవత్సరం విద్యార్థులతో పాటు అవుట్‌గోయింగ్ విద్యార్థులను కూడా అక్రమంగా తరగతులు నిర్వహిస్తున్నాయి. ఇది నిబంధనలకు పూర్తిగా విరుద్ధం, చట్ట ఉల్లంఘన. ఇలాంటి అక్రమ కార్యకలాపాలను ఎన్ ఎస్ యు ఐ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదు. ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీసే ఈ చర్యలను వెంటనే నిలిపివేయాలని అన్ని కళాశాలలకు గట్టిగా హెచ్చరిస్తున్నామని, వెంటనే స్పెషల్ క్లాసులను నిలిపివేయాలి. లేనిపక్షంలో, సంబంధిత కళాశాలలపై ఇంటర్మీడియట్ బోర్డు, తెలంగాణ ప్రభుత్వ చట్టాల ప్రకారం కఠిన చర్యలు, లైసెన్స్ రద్దు సహా, తీసుకునేలా మేము పోరాటం కొనసాగిస్తామని ఆయన హెచ్చరించారు.

# ప్రజారోగ్య పరిరక్షణే ప్రధాన లక్ష్యం

సహాయక సంఘాల హెల్త్ ప్రొఫైల్, డిజిటల్ హెల్త్ ప్రొఫైల్, ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జరుగుతున్న వైద్య శిబిరాలపై కలెక్టర్ సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న హెచ్‌పీవీ వ్యాక్సిన్‌ను అర్హులైన ప్రతి బాలికకు తప్పనిసరిగా వేయాలని స్పష్టం చేశారు. డీఆర్‌డీఓఏ, మెప్మా, డీఈఓలతో సమన్వయం చేసుకొని, తల్లిదండ్రుల్లో అవగాహన పెంచి బాలికలను సమీప పీహెచ్‌సీలకు తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో అర్హులైన బాలికలందరికీ వ్యాక్సినేషన్ పూర్తి చేయడమే లక్ష్యంగా మిషన్ మోడ్‌లో కార్యక్రమాన్ని అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజారోగ్య పరిరక్షణే ప్రధాన లక్ష్యంగా మెరుగైన వైద్య సేవలు అందించాలని పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న వైద్య స్క్రీనింగ్ శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా విస్తృత ప్రచారం చేపట్టాలని సూచించారు. ఇప్పటివరకు జిల్లాలో పీహెచ్‌సీలు, యూపీహెచ్‌సీలలో స్పెషలిస్ట్ డాక్టర్లతో వైద్య శిబిరాలు నిర్వహించడంతో పాటు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో టీవీపీ స్పెషలిస్ట్ డాక్టర్లు, ఆర్‌బీఎస్‌కే బృందాల ద్వారా స్క్రీనింగ్ కార్యక్రమాలు కొనసాగుతున్నట్లు వైద్య అధికారులు వివరించారు. అనుమానాస్పద కేసులను గుర్తించి తదుపరి పరీక్షలు, చికిత్స కోసం రిఫర్ చేస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజూ ఒక పీహెచ్‌సీ/యూపీహెచ్‌సీలో స్పెషలిస్ట్ వైద్యులతో స్క్రీనింగ్ నిర్వహించడంతో పాటు, రోజుకు 9 రెసిడెన్షియల్ పాఠశాలల్లో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. స్వయం సహాయక సంఘాల మహిళల హెల్త్ ప్రొఫైల్ అమలుకు పూర్తి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని డీఆర్‌డీఓఏ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ అమలులో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో డీఆర్‌డీఓఏ జ్యోతి, అడిషనల్ పీడీ సూర్యారావు, డీసీహెచ్ఎస్ కవిత, జీజీహెచ్ సూపరింటెండెంట్ మురళీకృష్ణ, డాక్టర్ శశాంక్ పాల్గొన్నారు.



# ఘోర రోడ్డు ప్రమాదంలో క్యాబ్ డ్రైవర్ మృతి

గండిపేట(క్రైం మిర్రర్): ఘోర రోడ్డు ప్రమాదంలో క్యాబ్ డ్రైవర్ తీవ్రగాయాలై మృతి చెందిన సంఘటన నార్సింగి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గచ్చిబౌలి ఐఎస్బి రోడ్ నుంచి కోకాపేట్ వైపు మడిగెల శ్రీనివాస్(35) కేఏ06ఏబి0027 వాటర్ ట్యాంకర్‌ను అతివేగంగా నడిపించుకోని వస్తున్నాడు. పుప్పాలగూడ టి-గ్రిల్ జంక్షన్ వద్ద భద్ర(30) క్యాబ్ డ్రైవర్(టిఎస్07యూఎల్0080)తో వచ్చి టైర్ పంక్చర్ షాపు వద్ద చలివేంద్రంలో మంచినీటిని తాగి డ్రైవింగ్ సీట్లో కూర్చోవడానికి వెళ్లాడు. ఈ సమయంలో వేగంగా వచ్చిన ట్యాంక్ భద్రను ఢీకొట్టింది. ప్రమాదంలో భద్ర తలకు, కాళ్లకు తీవ్ర రక్తస్రావ గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకోని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చరీకి తరలించారు. ఈ ప్రమాదంలో వాటర్ ట్యాంకర్ మరో కారు నెంబర్ టిజి15టి1675ను కూడా ఢీకోనడంతో ఆ కారుకు ఎడమ వైపు నష్టం కలిగింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్2026లో పాల్గొన్న రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు నిరుడు శేఖర్‌ముదిరాజ్

గండిపేట(క్రైం మిర్రర్): భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్2026 కార్యక్రమంలో భాగంగా బీజేపీ శిక్షణ తరగతులు మంగళవారం సాయంత్రం హిమాయత్‌నగర్‌లోని కంజర్ల ప్రకాష్ బ్యాంకెట్ హాల్‌లో ఘనంగా ప్రారంభమై బుధవారం సాయంత్రం ముగిశాయి. ఈ శిక్షణ తరగతులు ఉమ్మడి గండిపేట మండలం కార్యకర్తల కోసం ప్రత్యేకంగా నిర్వహించారు. పార్టీ బలోపేతం, కేడర్‌కు సిద్ధాంతపరమైన అవగాహన కల్పించడం, సంస్థాగత నైపుణ్యాలను పెంపొందించడం లక్ష్యంగా ఈ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిస్మత్ పూర్ మాజీ ఉపసర్పంచ్, రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు నిరుడు శేఖర్ ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్న పార్టీ అని పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాలు, సేవా భావం, ప్రజల సమస్యల పట్ల అంకితభావంతో పనిచేయడం ప్రతి కార్యకర్త బాధ్యత అని ఆయన తెలిపారు. పార్టీ కార్యకర్తలు సిద్ధాంతపరంగా బలపడితేనే పార్టీ మరింత బలోపేతం అవుతుందని, అందుకే ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు కార్యకర్తలకు ఎంతో ఉపయోగకరమని ఆయన అభిప్రాయపడ్డారు. పార్టీ లక్ష్యాలు, విధానాలు, కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా ప్రతి కార్యకర్త చురుకుగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ శిక్షణ తరగతుల్లో పార్టీ ప్రముఖ నాయకులు, వివిధ మండలాలు, డివిజన్లకు చెందిన కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా పార్టీ భావజాలం, సంస్థాగత నిర్మాణం, బూత్ స్థాయి బలోపేతం, ప్రజా సమస్యలపై పోరాటం వంటి అంశాలపై కార్యకర్తలకు మార్గదర్శనం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ ఇన్చార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి, బండ్లగూడ జాగీర్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు మహేష్ యాదవ్, ఉపాధ్యక్షులు నరేష్ యాదవ్, సీనియర్ నాయకులు మహాలింగం, మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి పవన్ సాయి, చంద్రశేఖర్ రెడ్డి, సాయి యాదవ్, నాగరాజు రెడ్డి, ప్రేమ్ కుమార్, ఈగ లక్ష్మణ్, గణేష్, అభినయ్, సందీప్ యాదవ్, సాయి రెడ్డి, ఉదయ్, తదితరులు హాజరై పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియమాలే ప్రాణ రక్షణకు మార్గం: ఎస్పీ పరితోష్ పంకజ్

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 25:** జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ కోసం "అరైవ్ అలైవ్2026" కార్యక్రమంలో భాగంగా విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి ఐపిఎస్ ఆదేశాల మేరకు బుధవారం జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో రోడ్డు భద్రతా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా పోలీసులు వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనల ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించాలని, వాహనాలను నిర్ణీత వేగ పరిమితిలోనే నడపాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశాలు అధికంగా ఉంటాయని హెచ్చరించారు. అలాగే మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయకూడదని, ట్రాఫిక్ సిగ్నల్స్‌ను కచ్చితంగా పాటించాలని తెలిపారు. జిల్లాలోని ప్రజా ప్రదేశాల్లో విద్యార్థులు, యువతకు రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడవచ్చని



పోలీసులు వివరించారు. రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, గాయపడిన వారికి తక్షణ సహాయం అందించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించి ట్రాఫిక్ నిబంధనలు పాటించడం అత్యవసరమని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు.

# చౌటుప్పల్ మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుదాం

- చౌటుప్పల్ మున్సిపాలిటీ నూతన పాలకవర్గంతో తొలి సమావేశం....
- మున్సిపాలిటీలోని అన్ని వార్డుల అభివృద్ధె నా ధ్యేయం...
- చౌటుప్పల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్

**చౌటుప్పల్, మార్చి 25, క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ మున్సిపాలిటీని ఎమ్మెల్యే కొమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి సహాయ సహకారాలతో రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దామని మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ అన్నారు. బుధవారం చౌటుప్పల్ పురపాలక సంఘం నూతన పాలకవర్గం సభ్యులతో మొట్టమొదటి సమావేశంను మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. పట్టణాభివృద్ధియే లక్ష్యంగా సాగిన సుదీర్ఘ సమావేశంలో ఎజెండాలోని పలు కీలక అంశాలపై పాలకవర్గ సభ్యులచే చర్చించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ పావని రమేష్ మాట్లాడుతూ... చౌటుప్పల్ మున్సిపాలిటీని పార్టీలకు అతీతంగా ప్రతి వార్డును అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళదామని అందుకు ప్రతి వార్డు కౌన్సిలర్‌కు తన పూర్తి సహకారం ఉంటుందన్నారు .అదే విధంగా కౌన్సిలర్లందరూ పట్టణ అభివృద్ధి కోసం తనకు సహకరించాలని ఆమె కోరారు. సమావేశంలో చైర్ పర్సన్ స్వయంగా ఎజెండాలోని ప్రతి అంశాన్ని చదివి సభ్యులకు వినిపించారు. ప్రతి అంశంపై కౌన్సిలర్లతో చర్చించి, అవసరమైన చోట మున్సిపల్ కమిషనర్ ని వివరణ కోరారు. ఎజెండాలోని అంశాలపై లోతైన అవగాహన చేసుకున్న అనంతరం, కొన్ని అంశాలను సవరించాల్సిందిగా కమిషనర్ కి సూచిస్తూ, మరికొన్ని ముఖ్యమైన ప్రజాహిత నిర్ణయాలకు ఆమోదం తెలిపారు. కౌన్సిల్ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ జి.



వెంకట్రామిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ... పట్టణ అభివృద్ధి తన ప్రధాన ఎజెండా అని ,అందరినీ సమానంగా చూస్తానని, అభివృద్ధిలో అన్ని వార్డులకు ప్రాధాన్య ఇస్తానని తెలి తెలిపారు. పట్టణంలో సమస్యలు కొత్తవి కావని ప్రజల సమస్యలు పరిష్కరించడానికి తన వంతు కృషి చేస్తానని మున్సిపల్ వైస్ చైర్మన్ గోషిక వినయ్ కుమార్ తెలిపారు. మున్సిపల్ సాధారణ సమావేశంలో అన్ని వార్డుల కౌన్సిలర్లు పాల్గొనీ తమని తాము పరిచయం చేసుకొని పట్టణ అభివృద్ధికై మేమంతా ముందుంటామని తెలిపారు. ఈ సమావేశం చౌటుప్పల్ మున్సిపాలిటీ అభివృద్ధిలో ఒక కొత్త అధ్యయనానికి నాంది పలికిందని పాలకవర్గ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు నవీన్, మండల వైద్యాధికారి సిహెచ్ కాటమరాజు, వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు, ఉన్నతాధికారులు, మున్సిపల్ మేనేజర్ శ్రీధర్ రెడ్డి, రెవెన్యూ ఆఫీసర్ అంజయ్య, సీనియర్ అసిస్టెంట్ దీప, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్తగూడెంలో సిసి రోడ్ల పనులు ప్రారంభించిన: సర్పంచ్ చెరుకుపల్లి బీరయ్య

**సంస్థాన్ నారాయణపురం, మార్చి 25(క్రైమ్ మిర్రర్:** ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సహకారంతో ఉపాధి హామీ విధులలో నుండి సంస్థాన్ నారాయణపురం మండల కొత్తగూడెం గ్రామం లో ఇరవై లక్షల రూపాయలతో జెడ్పీ రోడ్ నుండి బాలగోని భూపాల్ ఇంటి ముందు వరకు సీసీ రోడ్ నిర్మాణం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం గ్రామ సర్పంచ్ చెరుకుపల్లి బీరయ్య ఉప సర్పంచ్ రాచకొండ సాలమ్మ, వార్డు సభ్యులు గుర్రం రమేష్, బాలగోనీ మల్లేష్,నీళ్ల అరుణ, రొమ్ముల సత్యం, గణం శివశంకర్,రాచకొండ మనమ్మ, సుర్కంటి జనార్దన్ రెడ్డి, గ్రామ పెద్దలు సిరిపంగి బుచ్చయ్య, బాలగోని భూపాల్, బాలగోని మల్లేష్,రాచకొండ



జంగయ్య, కోడూరు నరసింహ,కొండూరు బిక్షం,రాచకొండ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు



## చేనేత కార్మిక సమస్యలు పరిష్కరించాలని

**ఎమ్మెల్సీ ఎల్ రమణ కలిసిన పద్మశాలి సంఘం నాయకులు**

**సంస్థాన్ నారాయణపురం, మార్చి 25(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద నిర్వహించిన మహాధర్మా కార్యక్రమంలో సంస్థాన్ నారాయణపురం చేనేత కార్మికులు ఎమ్మెల్సీ ఎల్ రమణ నీ కలిసి చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా వినిపించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కుల సంఘం అధ్యక్షులు సురపల్లి జనార్ధన్, పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు విడం సాయి కిషోర్ నేత,చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు చెరిపెల్లి లక్ష్మయ్య గంజి రాములు,దోర్నాల అంజయ్య,గంజి వేణు,సింగం కృష్ణ,గర్దాస్ రాఘవేంద్ర,సింగం భాస్కర్, సంగిశెట్టి నరేష్,తదితరులు పాల్గొన్నారు

## నేతాజీ నగర్ కాలనీలో దోమల నివారణకు జి హెచ్ ఎం సి సిబ్బంది చర్యలు ..

**కాలనీ అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్..**



**శేరిలింగంపల్లీ క్రైమ్ మిర్రర్ :** నేతాజీ నగర్ కాలనీలో దోమలు, క్రిమికీటకాల నివారణకై జిహెచ్ఎంసి సిబ్బంది, ఎంటమాలజీ సహకారంతో కాలనీలో చర్యలు చేపట్టడం జరిగింది. నేతాజీ నగర్ కాలనీలో దోమల నివారణ చర్యలు తీసుకోవాలని కాలనీ అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ కాలనీలోని ప్రజ అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు అవగాహన కలిగించారు మన పరిసరాలు మన శుభ్రంగా ఉంచుకోవాలి మురుగునీరు కానీ చెత్త చెదారం ఎక్కడబడితే అక్కడ బయట పారేయకుండా చెత్త జిహెచ్ఎంసి చెత్తబండికే ఇవ్వాలని ప్రజలకు అవగాహన కలిగించారు. చెత్త మనం బయట ఎక్కడపడితే అక్కడ వేయడం వల్ల దోమలు ఈగలు విపరీతంగా ప్రభలుతాయి. దోమ కాటు వల్ల మలేరియా డెంగు విష జ్వరాలు ప్రబలుతాయని ప్రజలు అప్రమత్తంగా ఉండి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు అవగాహన కలిగించారు.

## జిల్లా పంచాయతి అధికారి ని సన్మానించిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి



**సంస్థాన్ నారాయణపురం, మార్చి 25(క్రైమ్ మిర్రర్ ):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సన్మానించిన సంస్థాన్ నారాయణపురం గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రమోద్ కుమార్, ఎంపీఓ నర్సింహ రావు, నారాయణపురం గ్రామ పంచాయతీ కార్యదర్శి సిహెచ్ నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## రేపే..'సీతారాముల కళ్యాణ మహోత్సవం'

**- కళ్యాణానికి తలంబ్రాల గోటి సేకరణ**

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** సీతారాముల కల్యాణ మహోత్సవ సందర్భంగా గోటితో వడ్లు కొలిచే కార్యక్రమం, రేణిగుంట్ల మంజుల రమేష్ స్వగృహంలో నిర్వహించడం జరిగింది. బుధవారం రోజు సాయంత్రం మండల కేంద్రంలోని మంజుల రమేష్ స్వగృహంలో, మహిళల సమక్షంలో, సీతారాముల కళ్యాణ మహోత్సవ సందర్భంగా, తలంబ్రాల నిమిత్తం భక్తి శ్రద్ధలతో రాముని గీతాల సంకీర్తన చేస్తూ, మహిళలందరూ గోటితో వడ్ల ఓలుచే కార్యక్రమం నిర్వహించారు. సుమారు 20 మంది మహిళలు, ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ యొక్క తలంబ్రాల ప్రాధాన్యత వివాహం కాని యువతీ యువకులు సీతారాముల కళ్యాణ మహోత్సవ సందర్భంగా, శిరస్సుపై ఈ తలంబ్రాలను వేయించుకొని ఆశీర్వాదం తీసుకోవడంతో, వారికి కళ్యాణ యోగం తో పాటు అభివిష్ఠ సిద్ధి జరుగుతుందని భక్తుల యొక్క నమ్మకం, సీతారాముల కల్యాణ తలంబ్రాల కార్యక్రమానికి, తాము గోటితో వడ్లు ఓలవడం, ఎంతో అదృష్టమని అంటున్నారు

## కష్టాల్లో ఉన్న లక్ష్మమ్మకు అండగా ఏ జే ఆర్ ఫౌండేషన్

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణానికి చెందిన తోట లక్ష్మమ్మ గత కొంతకాలంగా రెండు కిడ్నీల సమస్యతో తీవ్రంగా బాధపడుతున్నారు. రోజూ కష్టపడి పని చేస్తేనే పూట గడిచే ఆ కుటుంబం,ఇప్పుడు ఆమె అనారోగ్యంతో పూర్తిగా కుదేలైంది. అద్దె ఇంట్లో నివసిస్తున్న ఈ కుటుంబానికి, లక్ష్మమ్మ పనిచేయలేని పరిస్థితి రావడంతో ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు,అని విషయం తెలిసిన వెంటనేఏ జే ఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి అన్న లక్ష్మమ్మ నివాసానికి వెళ్లి,ఆమె ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు.వారి కుటుంబ పరిస్థితి చూసి కదిలిపోయిన ఆయన,వెంటనే చికిత్స ఖర్చుల కోసం వెంటనేరూ10,000/పది వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీసీ సంఘం మండల అధ్యక్షుడు సాయిని యాదగిరి టిఆర్ఎస్ నాయకులు మారయ్య పల్సం రాజు,ఏ జే ఆర్ ఫౌండేషన్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# పోచంపల్లి చేనేతకు దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉంది

**▫ చేనేత శిక్షణను పూర్తిచేసి ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవాలి...**

**▫ యాదాద్రి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**



**చౌటుప్పల్,మార్చి 25, క్రైమ్ మిర్రర్ :** యాదాద్రి భువనగిరి జిల్లా,పోచంపల్లి చేనేతకు దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉన్న నేపథ్యంలో, ఈ ప్రాంతాన్ని చేనేత వస్త్ర వ్యాపారం, టూరిజం హబ్‌గా అభివృద్ధి చేయడానికి అనేక అవకాశాలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. బుధవారం పోచంపల్లి మండల కేంద్రంలో టూరిజం పార్క్, చేనేత వృత్తిదారుల ఇండ్లను నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ మానేజ్మెంట్ టీంతో కలసి ఆయన పరిశీలించారు. పోచంపల్లి చెరువు ట్యాంక్ బండ్ అభివృద్ధి పనులను హెచ్ఎండిఏ అధికారులతో సమీక్షించి అక్కడ జరిగే పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, టూరిజం పరంగా అభివృద్ధి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తదుపరి పోచంపల్లి చేనేత సహకార సంఘం సందర్శించి ఇక్కత్ ఉత్పత్తులను పరిశీలించారు. చేనేత కార్మికులతో ముఖా ముఖి మాట్లాడి చేనేత కార్మికుల సంక్షేమం, వారి స్థితిగతులు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన సంబంధిత అధికారులతో కలిసి ప్రాంతంలోని ప్రస్తుత పరిస్థితులను సమీక్షిస్తూ, అభివృద్ధి కార్యక్రమాలపై కీలక సూచనలు చేశారు.టూరిజం, చేనేత రంగాల అభివృద్ధి ఒకదానికొకటి అనుసంధానమై ఉండేలా సమగ్ర ప్రణాళికలు రూపొందించాలన్నారు. మార్కెటింగ్ సదుపాయాలను విస్తరించాలని సూచించారు. పోచంపల్లిని టూరిజం మరియు చేనేత కేంద్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యమని పేర్కొన్నారు. అనంతరం పోచంపల్లి మండలం లోని జాలాల్పూర్ గ్రామంలో ఉన్న స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా సంస్థలో విద్యార్థులకు అందిస్తున్న శిక్షణా కార్యక్రమాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి కోర్సులపై శిక్షణ ఎలా అందిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడి వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు శిక్షణను సమర్థవంతంగా వినియోగించుకుని ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. చేనేత రంగానికి సంబంధించిన నూతన డిజైన్లు రూపొందించుటకు ఔత్సాహిక చేనేత కార్మికులకు శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటుకు సంబంధించి ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు తదుపరి పోచంపల్లి మండలం జలాల్ పూర్ గ్రామంలోని అర్బన్ ఫారెస్ట్ పార్క్ ను, లేక్ వ్యూ పార్క్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా చేనేత శాఖ ఏ.డి ఎ.శ్రీనివాస రావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, తాహసిల్దారు శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో భాస్కర్,జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా గ్రంథాలయం అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

**▫ మారుతున్న సాంకేతికత కు అనుగుణంగా పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను అందుబాటులో పెట్టాలి**

**▫ నూతన భవనం, ప్రహరీగోడ నిర్మాణం సకాలంలో నాణ్యతతో పూర్తి చేయాలి**

**▫ ఖమ్మం నగరం బస్ డిపో రోడ్ లోని డిస్ట్రిక్ లైబ్రరీ లో జరుగుతున్న అభివృద్ధి పనులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** జిల్లా గ్రంథాలయంలో చేపట్టిన అభివృద్ధి పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని, పాఠకులకు, విద్యార్థులకు అవసరమైన వసతుల కల్పనపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. బుధవారం స్థానిక బస్ డిపో రోడ్ లోని జిల్లా గ్రంథాలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. లైబ్రరీ ఆవరణంలో నూతనంగా నిర్మిస్తున్న అదనపు భవనం, చుట్టూ ప్రహరీగోడ, టాయిలెట్ల నిర్మాణ పనులను అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. నిర్మితమవుతున్న నూతన రెండు అంతస్థుల భవనంతో పాటు విద్యార్థులకు, అభ్యర్థులు, పాఠకులకు కావాల్సిన వసతుల ఏర్పాట్లను ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనుసంధానంగా ప్రహరీ గోడ, గేట్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం గ్రంథాలయంలోని రీడింగ్ రూమ్ లలో తిరుగుతూ కావాల్సిన వసతుల అవసరాలను కలెక్టర్ గుర్తించారు. అక్కడ ఉన్న పాఠకులతో, పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న అభ్యర్థులతో జిల్లా కలెక్టర్ ముచ్చటించారు. ఏ పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్నారు, ఎటువంటి పుస్తకాలు కావాలి, ఏమైనా అవసరాలు కావాలా వివరాలు అందిస్తే పది రోజుల్లో అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, యుద్ధ ప్రాతిపదికన లైబ్రరీ అదనపు భవనం, నిర్మాణ అభివృద్ధి పనులు పూర్తి చేయాలని అన్నారు. అభ్యర్థులు, విద్యార్థులకు అనువైన అధునిక వసతులతో చేపట్టిన నిర్మాణ పనులు నాణ్యతతో సకాలంలో పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సంబంధించి ప్రతి సంవత్సరం అప్ డేట్ అయిన పుస్తకాలను అందుబాటులో ఉంచాలని, ఎప్పటికప్పుడు పాతవి మార్చాలని, పాఠకులు యువకులతో చర్చించి పోటీ పరీక్షలకు సిద్ధం అయ్యేందుకు ప్రతి విభాగం వారీగా అవసరమైన పుస్తకాల జాబితాను తయారు చేసి వెంటనే అందించాలని కలెక్టర్ గ్రంథాలయ నిర్వాహకులకు సూచించారు. గ్రంథాలయంలో వివిధ రకాలైన పుస్తకాలు అన్ని రంగాల్లో రాణించే విధంగా కృషి చేసేందుకు దోహదపడుతాయని అన్నారు. కొత్త రకం ఛాలెంజ్ తో ప్రాక్టికల్ లర్నింగ్ ద్వారా ఆలోచన శక్తి పెంపొందించి పోటీ పరీక్షలకు ఉపయోగపడుతాయని తెలిపారు. లైబ్రరీ లోని పలు వార్తాపత్రికలు, సాహిత్యంతో విజ్ఞానాన్ని పొందవచ్చని చెప్పారు. ప్రతి ఒక్కరూ, ముఖ్యంగా విద్యార్థులు, యువత గ్రంథాలయాల సేవలను ఉపయోగించుకుని తమ భవిష్యత్తును గమ్యాలను చేరుకోవాలని తెలిపారు. విద్యార్థులు, యువత విలువైన కాలాన్ని వృథా చేసుకోకుండా, అదే సమయాన్ని గ్రంథాలయంలో గడపడం ద్వారా కొత్త కొత్త విషయాలు, విజ్ఞానం పెంచుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ సిబ్బంది భాస్కర్ రావు, అఖిల్, రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ ను వినియోగించుకోండి



**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** కొట్టుకుంటే ఒక్కరే గెలుస్తారని, రాజీ పడితే ఇద్దరూ గెలిచినట్లేనని.. రాజీ మార్గమే రాజమార్గమని, లోక్ అదాలత్ ద్వారా సమన్యాయం సత్వర పరిష్కారం జరుగుతుందని నవాబ్ పేట్ ఎస్సై గిరి అన్నారు. ఈనెల 28న వికారాబాద్ జిల్లా కోర్టులో నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ను కక్షి దారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాజీ పడదగిన కేసులో క్రిమినల్ సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు,కుటుంబ పరమైన నిర్వహణ కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంక్ రికవరీ చెక్ బౌన్స్ కేసులో కక్షి దారులు రాజీ పడాలని సూచించారు. చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృధా చేసుకోవద్దని సూచించారు. జ్యుడీషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# రైతులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న తెలంగాణ ప్రభుత్వం

**-బిజెపి మండల అధ్యక్షుడు పార్వతి సుధాకర్**

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి:** నేలకొండపల్లి తెలంగాణ ప్రభుత్వం లో రైతంగా పట్ల కక్షసాధిపుకి చర్యలకు పాల్పడుతుందని బీజేపీ మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ ఆరోపించారు రుణాల రికవరీ పేరుతో డీసీసీబీ అధికారులు రైతుల ఇళ్ల జాప్తులని వెంటనే ఆపాలి అని కోరుతూ బుధవారం నాడు స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో వివిధ డిమాండ్తో కూడిన వినతి పత్రాన్ని అందించారు కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు పుట్టా సత్యనారాయణ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఇవ్వాల్సిన రుణాలు ఇవ్వకుండా ప్రభుత్వం రైతాంగాన్ని ఇబ్బందులు గురి చేసే విధంగా ఇళ్లలో జప్తులకు పాల్పడుతుంది ఆరోపించింది గత పదేళ్ళ క్రితం గేదల పేరిట రుణాలు ఇచ్చి సబ్సిడీలు ఇవ్వకుండా రైతులను మోసం చేశారనిఆరోపించారు.రైతాంగానికి పూర్తి వ్యతిరేకంగా సీజన్ ప్రారంభమైనప్పటికీ మొక్కజొన్న వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడం దారుణం అని అన్నారు ఈ కార్యక్రమం లో కిసాన్ మోర్చా మండల నాయకులు మల్లెబోయిన గోవిందరావు, బాజా రామకృష్ణ,కొండా హర్షవర్ధన్,అల్లు కృషరావు, కళ్యాణం నాగేశ్వరావు,పిట్టల సూరిబాబు, కందరబోయిన గోపి,తోగటి నాగ చారి, కొదమళ్ళ స్వామిదాస్, కొండా దనమూర్తి,తదితరులు పాల్గొన్నారు



# విధుల పట్ల అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవు

- రామన్నపేట ఏరియా ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ...
- గామపంచాయతీ పన్నుల వసుళ్లను వేగవంతం చేయాలి...
- పర్యావరణ పరిరక్షణలో మొక్కల పెంపకం కీలక పాత్ర....
- యాదాద్రి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు

**యాదాద్రి జిల్లా , మార్చి 25, క్రైమ్ మిర్రర్:** విధుల పట్ల అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. బుధవారం రామన్నపేట మండల కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిని అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఆసుపత్రిలోని ప్రతి విభాగాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది ఎంతమంది విధులు నిర్వహిస్తున్నారని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకుని రిజిస్టర్లను తనిఖీ చేశారు. డాక్టర్లు, సిబ్బంది అందరూ సమయపాలన పాటించాలన్నారు. ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు.ప్రతిరోజు ఓ.పి కి ఎంతమంది వస్తున్నారని ఓ.పి రిజిస్టర్ ను పరిశీలించారు. అదనపు కలెక్టర్ ఆసుపత్రి ఆవరణలో తిరుగుతూ పేషంట్ల వద్దకు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితులను గురించి అడిగి తెలుసుకున్నారు, వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన చికిత్సలు అందిస్తున్నారా అని ఆసుపత్రికి వచ్చిన పేషంట్లను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చిన గర్భిణీ స్త్రీలతో మాట్లాడుతూ... డాక్టర్లు సరైన వైద్యాన్ని అందిస్తున్నారా, సమయానికి మందులు ఇస్తున్నారా , రక్త పరీక్షలు ప్రభుత్వ ఆసుపత్రిలోనే చేస్తున్నారా అని ఆరా తీశారు. ఆసుపత్రి పరిసర ప్రాంతాలను ప్రతిరోజు శుభ్ర పరచాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. శానిటేషన్ కాంట్రాక్టర్ కి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. శానిటేషన్ సిబ్బంది సరిగా విధులకు హాజరు కావడం లేదని, వారి ఏజెన్సీని ఎందుకు కాన్సిల్ చేయలేదని



ప్రశ్నించారు. అనంతరం రామన్నపేట లోని గ్రామపంచాయతీ కార్యాలయంను సందర్శించారు.గ్రామాల వారీగా పన్నుల వసూళ్ల పై అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షిస్తూ ఇప్పటివరకు ఎంత మేరకు పన్నులు వసూలు అయ్యాయని, ఇంకా ఎంత వసూలు చేయాల్సి ఉందని ఆరా తీసారు. ఈ నెలాఖరులోగా నూరు శాతం పన్నులు వసూళ్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అనంతరం అదనపు కలెక్టర్ రామన్నపేట లోని నర్సరీని సందర్శించి అక్కడ మొక్కల పెంపకం మరియు సంరక్షణను పరిశీలించారు. మొక్కలు పెట్టినవి పెరగకుండా చనిపోతే వాటి స్థానంలో కొత్త మొక్కలు నాటి వాటిని నీరు పోసి సంరక్షించాలన్నారు. అట్టి మొక్కలను గ్రామాలలో నాటే కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. పర్యావరణ పరిరక్షణలో మొక్కల పెంపకం కీలక పాత్ర పోషిస్తుందని, ప్రతి ఒక్కరూ చెట్లను నాటడంతో పాటు వాటిని సంరక్షించాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ రాములు, ఎంపీ ఓ రవూఫ్ అలీ, ఏపీవో వెంకన్న, బిల్ కలెక్టర్లు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి సబ్జెక్టు పై విద్యార్థులు పట్టు సాధించాలి

**వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తీవారి**

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** విద్యార్థులందరూ ప్రతి సబ్జెక్టు పై పట్టును సాధించేలా ఉపాధ్యాయులు వారిని తీర్చిదిద్దాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తీవారి అన్నారు. బుధవారం వికారాబాద్ జిల్లా నవాబుపేట మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలను,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ దీపక్ తీవారి ఆకస్మిత తనిఖీ చేశారు. ఆదర్శ పాఠశాలలో విద్యార్థుల హాజరు పట్టిక, సైన్స్,ఫిజిక్స్, క్రీడ సామాగ్రి, ఎంబ్రాయిడింగ్,కుట్టు మిషన్ పని నేర్పించే గదులను కలెక్టర్ పరిశీలించారు. అదే విధంగా ప్రస్తుతం 10 తరగతి పరీక్షలు జరుగుతున్న సందర్బంగా రేపు జరగబోయే పరీక్ష కోసం ముందస్తుగా విద్యార్థులకు అ సబ్జెక్ట్ పై ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న తరగతి గదిని కలెక్టర్ పరిశీలించి గణితంలో విద్యార్థులకు మెలకువలను ఏ విధంగా బోధిస్తున్నారని ఉపాధ్యాయులను ఆరా తీశారు. అదే కాకుండా విద్యార్థులకు గణిత శాస్త్రానికి సంబంధించిన పలు ప్రశ్నలు అడిగి వారి నుంచి సమాధానాలను కలెక్టర్ రాబట్టారు. విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధానంలో పాఠాలు చెప్పాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో ఉన్నటువంటి మేజర్ సమస్యల పై పాఠశాల ప్రిన్సిపాల్ కే. ఎన్ కృష్ణ కుమార్, దాతాపూర్ సర్పంచ్ బలవంత్ రెడ్డి వినతి పత్రం అందజేసి సమస్య పరిష్కరించాలని కలెక్టర్ ని కోరారు. పాఠశాలలో ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా, పీఎం శ్రీ క్రింద ఇప్పటివరకు ఎం,ఎం అభివృద్ధి పనులు జరిగాయని అని ప్రిన్సిపల్ ని కలెక్టర్ ఆరా తీశారు. విద్యార్థులకు పాఠశాలలో అన్ని సౌకర్యాలు కల్పిస్తామనికలెక్టర్ తెలియజేశారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి ఆస్పత్రిలోని అన్ని గదులను పరిశీలించారు. ప్రజలందరికీ పూర్ స్థాయిలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని మండల వైద్యాధికారి రోహిత్ కు సూచించారు. ఆసుపత్రిలో ఎలాంటి ఆరోగ్య సమస్యల పైన ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నాయని, ఆసుపత్రిలో వసతులు ఏ విధంగా ఉన్నాయని ఎం ఎం కావాలని వైద్యాధికారిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు వర్షాకాలంలో



బయట ఉండేందుకు ఇబ్బందిగా ఉందని డాక్టర్ రోహిత్ కలెక్టర్ దృష్టి తెచ్చారు. అదేవిధంగా ప్రహరీ గోడ ప్రధాన ద్వారం వద్ద సమస్య ఉందని అన్నారు. ఆస్పత్రికి వచ్చే రోగుల సౌకర్యార్థం షెడ్డు నిర్మాణం చేపట్టాలని,ఆసుపత్రిలో ఉన్న సమస్యలు నోట్ చేసుకొని కొలతలు వేసి దాని ప్రకారం ఎంత నిధులు అవుతాయో తమకు పంపించాలని సమస్యను పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఉమేష్ కుమార్ కు కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉన్నటువంటి మంచినీటి ట్యాంక్ శిథిలావస్థకు చేరి పెచ్చులూడి పడుతున్నాయని దానిని నూతనంగా నిర్మించాలని నవాబు పేట్ సర్పంచ్ నరసింహారెడ్డి, పంచాయతీ కార్యదర్శి నవనీత కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. నూతన ట్యాంక్ నిర్మాణం కోసం అంచనాలు వేసి తమకు నివేదిక ఇవ్వాలని ఎంపీడీఓ ను ఆదేశించారు. అదేవిధంగా కేశవ్ పల్లి గ్రామంలో నిర్మించే సీ సీ రోడ్డు పనులను,డ్వాక్రా భవన నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి రోహిత్, హోమియోపతి మండల డాక్టర్ సునీత,ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణకుమార్, సర్పంచులు బల్వంత్ రెడ్డి, నరసింహారెడ్డి, పావని మాణిక్యం, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రేపు అక్నాపూర్ యక్షగాన ప్రదర్శన.



**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** శ్రీ రామ నవమి పురస్కరించుకొని వికారాబాద్ జిల్లా నవాబుపేట్ మండల లోని కళలకు నిలయమైన అక్నాపూర్ గ్రామంలో శుక్రవారం శ్రీ సీతారామాంజనేయ దేవాలయ ప్రాంగణంలో తలారి ఆశీర్వాదం పంతులు నేతృత్వంలో అక్నాపూర్ యక్షగాన కళాబృందం చేదక్షయజ్ఞం (వీరభద్ర విజయం )అనే ప్రదర్శన జరగనుందని తలారి ఆశీర్వాదం పంతులు ఓ ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ మన సంస్కృతి, సంప్రదా యలను కాపాడుకుంటూ,మన ప్రాచీన కళలను ,కళాకారులను ప్రోత్సహించడం మనందరి బాధ్యత అని చెప్పారు.ఇట్టి ప్రదర్శనకు చుట్టు పక్కల గ్రామ ప్రజలు,భక్తులు, కళాభిమానులు అందరూ సకుటుంబ సమేతంగా విచ్చేసి ఈ వీధి బాగోతంను తిలకించి విజయవంతం చేయవలసిందిగా ఆయన,గ్రామ పెద్దలు కోరారు.

## పెట్రోల్, డీజిల్ పై వదంతులు ప్రచారం చేస్తే కఠిన చర్యలు

**వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా**

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** పెట్రోల్, డీజిల్ కొరత ఉందంటూ వికారాబాద్ జిల్లాలో సాగుతున్న ప్రచారంలో ఏమాత్రం నిజం లేదని, ప్రజలెవరూ ఆందోళన చెందవద్దని వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా అన్నారు. బుధవారం వారు ఓ ప్రకటనలో మాట్లాడుతూ సోషల్ మీడియాలో వస్తున్న తప్పుడు వార్తలను నమ్మి ప్రజలు ఒక్కసారిగా పెట్రోల్ బంకుల వద్దకు చేరుకుని బారులు తీరవద్దని సూచించారు.ఇలాంటి చర్యల వల్ల అనవసరమైన ట్రాఫిక్ సమస్యలు తలెత్తడమే కాకుండా,శాంతిభద్రతలకు విఘాతం కలిగే అవకాశం ఉందని ఎస్పీ పేర్కొన్నారు.పెట్రోల్ లేదా డీజిల్ కొరత ఉందంటూ ఎవరైనా అసత్య ప్రచారాలు చేస్తే, వారిని గుర్తించి కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.ప్రజలు తమకు అవసరమైన మేరకే ఇంధనాన్ని కొనుగోలు చేయాలని,నిబంధనలకు విరుద్ధంగా ఇంధనాన్ని నిల్వ చేయకూడదని కోరారు.ఎవరైనా అక్రమంగా నిల్వలు చేపడితే వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. జిల్లా యంత్రాంగం నిరంతరం పరిస్థితిని పర్యవేక్షిస్తోందని, ప్రజలందరూ సంయమనం పాటిస్తూ పోలీసు శాఖకు సహకరించాలని కోరారు.

## ప్రజా చైతన్యంలో పెగడపల్లి పోలీస్ శాఖ

**క్రైమ్ మిర్రర్ పెగడపల్లి :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం వెంగళాయిపేట గ్రామంలో ఎస్.ఐ. కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో అరీవ్ అలీవ్ (రోడ్డు భద్రతా వారోత్సవాలు) కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై కిరణ్ కుమార్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు డ్రగ్స్ రహిత విధానాన్ని అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ మోకెనపెల్లి గోపాల్, కార్యదర్శి కిరణ్ బాబు , వార్డు సభ్యులు శ్రీరాం నర్సయ్య, ఐతరవేణి గంగాధర్, గూడూరి కమల, ఆత్మకూరి శ్యామల, తోట గంగయ్య, గురిజల శేఖర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# రైతుల ఆదాయం పెంచడం లక్ష్యంగా చర్యలు

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- సాగు లాభసాటి చేసేందుకు సహకార సంఘాలు కృషి
- పాల ఉత్పత్తి చేపల పెంపకం వంటి వ్యవసాయ అనుబంధ రంగాలు ప్రోత్సహించాలి
- జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ 128వ మహాజన సభ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ బ్యూరో):** రైతుల ఆదాయం పెంచడం లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. బుధవారం నిర్వహించిన జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ 128వ మహాజన సభ సమావేశంలో పిఏసి అధ్యక్షులు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు.పిఏసి అధ్యక్షులు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సహకార సంఘం ద్వారా అందించే వివిధ రకాల రుణాలను వినియోగిస్తూ రైతులు ఎలా ఆర్థికంగా మంచి స్థితికి చేరుకోవచ్చు అనే అంశంపై అవగాహన కల్పించడం కీలకమని తెలిపారు.సాగు యాంత్రీకరణకు రుణాల పంపిణీ పెంచాలని దీనివల్ల అధిక సంఖ్యలో పంట పండి రైతులకు లాభం చేకూరుతుందని కలెక్టర్ అన్నారు.రైతులకు వ్యవసాయంతో పాటు పాడి పశువుల పెంపకం చేపల పెంపకం వంటి వివిధ వ్యవసాయ అనుబంధ రంగాల ద్వారా ఆదాయం సంపాదించుకోవడంపై సహకార సంఘాలు ప్రోత్సహించాలని అన్నారు.ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో రైతులకు సంబంధించి వివరాల నమోదులో పొరపాట్లు జరగడం వల్ల రైతులకు నష్టం జరుగుతున్నదని జిల్లా కలెక్టర్ తెలిపారు. సహకార సంఘాలలో రైతుల వివరాలు నమోదు చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. రైతుల వివరాల నమోదులో జరిగిన పొరపాట్లను 15 రోజులలో సవరించాలని లేని పక్షంలో చర్యలు ఉంటాయని కలెక్టర్ స్పష్టం చేశారు.రైతులకు మంజూరు చేసిన రుణాల రికవరీ పై వ్యవసాయ సహకార సంఘాలు దృష్టి సారించాలని రైతులు స్వచ్ఛందంగా రుణాల చెల్లింపులు చేసేలా అవగాహన కల్పించాలని అన్నారు. రైతులు ఉత్పత్తులు తయారు చేసే స్థాయికి చేరుకునేలా ప్రోత్సహించాలని కలెక్టర్ అన్నారు. రైతులు బలోపేతం కావడం వల్ల మన సహకార సంఘాలు బలోపేతం అవుతాయని లాభసాటిగా వ్యవసాయం మారుతుందని అన్నారు. అంతకుముందు కలెక్టర్ జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ డిసెంబర్ 2025క్వార్టర్ అంతానికి సాధించిన ప్రగతి వివిధ అంశాలలో బ్యాంక్ పురోగతి పై అధికారులతో సమీక్షించారు. పిఏసిఎస్ ల బలోపేతం రైతుల సంక్షేమం దిశగా చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో నాబార్డ్ డిడిఎం ఎల్ సుజిత్ కుమార్ టీఎస్ సిఏబి డిజిఎం కె. రవికాంత్ రెడ్డి జిల్లా సహకార అధికారి జి గంగాధర్ ఖమ్మం డిసిసిబి సిఇఓ వెంకట ఆదిత్య భద్రాద్రి కొత్తగూడెం డిసిసిబి సిఇఓ శ్రీనివాస్ పిఏసిఎస్ అధ్యక్షులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బచ్చోడులో ఆధ్యాత్మిక వైభవం.. శాస్త్రోక్తంగా విగ్రహ ప్రతిష్ఠాపన



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** తిరుమలాయపాలెం మండల పరిధిలోని బచ్చోడు గ్రామంలో బుధవారం ఆధ్యాత్మిక చైతన్యంతో పులకించిపోయింది. గత మూడు రోజులుగా అత్యంత నిష్ఠతో నిర్వహిస్తున్న శ్రీ సీతాసమేత శ్రీరామచంద్రమూర్తి, లక్ష్మణ, ఆంజనేయ స్వామివార్ల సహిత శ్రీరామ లింగేశ్వర, కనకదుర్గమ్మ ఆలయ శిఖర కలశ ప్రతిష్ఠాపన మహోత్సవాలు బుధవారం నాటి ప్రధాన ఘట్టంతో వైభవంగా ముగిశాయి. గ్రామంలో నూతనంగా నిర్మించిన ఈ ఆలయ సముదాయంలో విగ్రహాల ప్రాణ ప్రతిష్ఠ కోసం సోమవారం నుంచే వేద పండితులు శాస్త్రోక్తంగా జలధివాసం, ధాన్యధివాసం వంటి క్రతువులను నిర్వహించారు.

**సుముహూర్తాన ప్రాణ ప్రతిష్ఠ**

ఉత్సవాల్లో అత్యంత కీలకమైన చివరి రోజైన బుధవారం తెల్లవారుజాము నుంచే ఆలయ ప్రాంగణంలో హోమగుండాల నుంచి వెలువడిన వేద మంత్రోచ్చారణలు మారుమోగాయి. ఉదయం 6:30 గంటలకు వాస్తు పూజ, పంచలోహ నవరత్న స్థాపన, జీవం పోయుట వంటి కార్యక్రమాలను శాస్త్రోక్తంగా పూర్తి చేశారు. అనంతరం ఉదయం 9:50 గంటల సుముహూర్తాన విగ్రహ ప్రతిష్ఠ, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన ఘట్టాలను కన్నులపండువగా నిర్వహించారు. మంగళవాయిద్యాల మధ్య స్వామివార్ల విగ్రహాలకు ప్రాణ ప్రతిష్ఠ కావించడంతో భక్తుల జయజయధ్వానాలతో బచ్చోడు పులకించింది. ఈ కార్యక్రమంలో రామసహాయం నరేష్ రెడ్డి, రామసహాయం అరవింద్ రెడ్డి, హరిత రెడ్డి, బెల్లం శ్రీను, గంగ్ర గోపాలరావు, మాజీ ఎంపీపీలు కొప్పుల అశోక్, బోడ మంగీలాల్,నాయక్ ఉన్నం రాజశేఖర్, ఎన్.లింగయ్య, బి.సుదర్శన్, కరీం, వనవాసం నరేందర్ రెడ్డి బచ్చోడు గ్రామ సర్పంచ్ నందిపాటి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు,

## కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతే రాజు భరోసా నిధుల విడుదల పట్ల హర్షం

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** రైతు భరోసా నిధులను సకాలంలో విడుదల చేసి రైతులకు అండగా నిలవడం పట్ల కాంగ్రెస్ ఎస్టీ సెల్ పాలేరు నియోజకవర్గ అధ్యక్షులు కొర్ర రమేష్ నాయక్ సోమవారం హర్షం వ్యక్తం చేశారు. ఇది రైతు ప్రభుత్వమని కొనియాడారు. వానాకాలం రైతు భరోసా రైతుల ఖాతా ల్లో తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు జమ చేసి రికార్డు సృష్టించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందని అన్నారు. ఎండా కాలం రైతులకు పంటల పెట్టుబడి సాయంగా ఇప్పటి వరకు ఎన్నడూ లేని విధంగా భారీగా నిధులు విడుదల చేయడం అభినందనీ యమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వా త ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేయ డంలో ప్రభుత్వం ముందుందన్నారు. సకాలంలో రైతులకు రైతు భరోసా నిధులను విడుదల చేసిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లకురైతుల పక్షాన ధన్యవాదాలు తెలిపారు,



# 2020 నుండి 2026 వరకు ఉత్సవాలకు సహకరించిన వారికి కృతజ్ఞతలు

**మునుగోడు క్రైమ్ మిర్రర్:** మునుగోడు మండల కేంద్రంలోని ప్రాచీన శివరామ ఆలయంలో ఆలయ చైర్మన్ పాల్వాయి చెన్నారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం రోజు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు..ఆలయంలో 2020 సంవత్సరం నుండి 2026 సంవత్సరం వరకు నిర్వహించిన ఉత్సవాలకు సంబంధించిన ఆదాయ వ్యయములను మీడియాకు చైర్మన్ వివరించారు.. కులాలకు అతీతంగా ఆలయంలో జరిగే కార్యక్రమాలకు గ్రామస్తులు క్రమశిక్షణతో ముందుకు వచ్చి , రాజకీయ విద్వేషాలకు పోటుపడకుండా, సామరస్యాన్ని చాటుతూ ఆలయ అభివృద్ధికి పాటుపడాలని కోరారు.. కొందరు వ్యక్తులు మేము ఆదాయ వ్యయములు చూపడానికి సమావేశం ఏర్పాటు చేయగా గందరగోళం సృష్టించి,అభివృద్ధికి సహకరించిన వారిపై ఇష్టారీతిగా మాట్లాడుతూ అపనిందలు వేయడంతో చైర్మన్ పాల్వాయి చెన్నారెడ్డి ఆవేదన వ్యక్తం చేస్తూ మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు...ప్రతి ఒక్కరు అభివృద్ధి చేసేవారికి సహరించడం మన పద్ధతి అని గుర్తుకు తెచ్చారు..57 వేల 208



రూపాయలను ఏపిజీవిబి బ్యాంక్ లో జమ చేయడం జరిగినది అని తెలిపారు.ఆలయ కమిటీ రాజీనామా పత్రాన్ని సర్పంచ్ కు రాతపూర్వకంగా అందజేశారు. ఈ సమావేశంలో మాజీ చైర్మన్ పాల్వాయి యాదగిరిరెడ్డి , యడవెల్లి సురేష్ కుమార్, పెరుమాళ్ళ ప్రమోద్ కుమార్, కంచర్ల వెంకన్న,మునుగోటి యాదయ్య,సింగం గిరి,రెవెల్లి సైదులు, కళ్యాణ్ కార్ మల్లాజీ,, దొమ్మాటి వెంకన్న, శ్రీరామోజీ శ్రీను,ఏం నరసింహ, ధోమ్మాటి శంకరయ్య, సైదులు,శంకర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# దళిత మాదిగ మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించిన డాక్టర్ శివ కుమార్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలి

**ఎల్బీనగర్ 24 మార్చి క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** వనస్థలిపురం గురుద్వార్ రోడ్డులో గల స్మైల్ డెంటల్ క్లినిక్ లో వైద్యం కోసం వెళ్లిన దళిత మాదిగ మహిళపై డాక్టర్ శివకుమార్ రెడ్డి అసభ్యకరంగా ప్రవర్తించినాడని సదరు మహిళ వనస్థలిపురం పోలీసులకు ఫిర్యాదు చేసింది,అయినప్పటికీ పోలీసులు ఎస్సీ, ఎస్టి అట్రాసిటీ కేసు నమోదు చేయక పోవడంతో పాటు రాజకీయ ఒత్తిడిల



కారణంగా అతనిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని దళిత సంఘాలు ఆరోపించాయి. ఈ సందర్భంగా బాధితురాలి తో కలిసి దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ పోలీసులు సాధారణ కేసు మాత్రమే నమోదు చేసి నిందితుడిని కాపాడేందుకు అన్ని విధాల సహకరిస్తున్నారని తెలిపారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నియోజకవర్గమైన పోచంపల్లి ప్రాంతానికి చెందిన డాక్టర్ శివ కుమార్ రెడ్డి బంధువు అని చెప్పుకుంటూ పోలీసులపై ఒత్తిడి తీసుకొస్తున్నారని తెలిపారు. వెంటనే డాక్టర్ శివకుమార్ రెడ్డి పై ఎస్సీ,ఎస్టీ అత్యాచార యత్నం కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించకుంటే పెద్ద ఎత్తున ఆందోళన



కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. దళిత మహిళకు తగిన న్యాయం జరగకుండా రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి, మల్కాజిగిరి కమిషనర్ అవినాష్ మహంతి, ఎస్సీ, ఎస్టీ కమిషన్ ను కలిసి ఫిర్యాదు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో బాధితురాలు తో పాటు దళిత సంఘాల నాయకులు సంఘపక్క సంగపాక జోసఫ్, జీడి నరసింహ, పిట్ట గడల రాణి, పార్వతమ్మ మాదిగ దండోరా నాయకులు చేపూరి రాజు, అంబేద్కర్ నేషనల్ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి శ్రీనివాసులు, మాల మహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి, మహిళా సంఘాల నాయకులు టీ. అన్నపూర్ణాదేవి, డి. అనూష, బి.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా భక్తాంజనేయ స్వామి ఆలయం వార్షిక బ్రహ్మోత్సవాలు!

- సుప్రభాత సేవతో ప్రారంభమైన వేడుకలు
- ఇవాళ సింధూర లేపనము, సామూహిక హోమాలు,
- 27న సీతారామ చంద్రస్వామి కళ్యాణ మహోత్సవం

**క్రైమ్ మిర్రర్, నల్లగొండ:** నల్లగొండ జిల్లా కనగల్లు మండలం చిన్నమాధారం గ్రామ పరిధిలోని కుమ్మరిగూడెంలో శ్రీ భక్తాంజనేయ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. తొలి రోజు వేడుకల్లో భాగంగా బుధవారం నాడు ఉదయం 7 గంటలకు సుప్రభాతం, మామిడాకు తోరణం, గోపూజ, 9 గంటలకు గణపతి పూజ, పుణ్యాహవాచనం, ప్రాయశ్చిత్తం, ఆచార్యాది ఋత్వగ్వ రుణం, రక్షాబంధనం, అఖండ దీపారాధన, సర్వతోభద్ర మండపారాధన జరిగాయి. ఆ తర్వాత ఆంజనేయ స్వామికి 108 అష్టోత్తర కలశాభిషేకం చేశారు. అనంతరం అగ్నిప్రతిష్ఠాపన, గణపతి హోమం, మండప హోమాలు జరిగాయి. సాయంత్రం 7 గంటలకు మంగళహారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ చేశారు. ఈ ఉత్సవాల్లో పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు. ఇక రెండవ రోజు అయిన ఇవాళ ఉదయం 8 గంటలకు నిత్యపూజలు, పంచామృతాభిషేకం, స్వామివారికి సింధూర లేపనము చేయనున్నారు. 11 గంటలకు సామూహిక హోమాలు, సాయంత్రం 5 గంటలకు స్వామివారికి విశేష అర్చన, రాత్రి 7 గంటలకు మంగళహారతి, మంత్ర పుష్పం, తీర్థప్రసాద వితరణ చేయనున్నారు. మూడవ రోజు మార్చి 27న



ఉదయం 7 గంటలకు సుప్రభాతం, 10 గంటలకు శ్రీ సీతారామ చంద్రస్వామి దివ్య కళ్యాణ మహోత్సవము జరగనుంది. మధ్యాహ్నం ఒంటి గంటకు అన్నప్రసాద వితరణ జరగనుందని ఆలయ భక్త మండలి సభ్యులు వెల్లడించారు.





# గురుకుల ప్రవేశ పరీక్షలో మౌనిక న్యూ మాంటిస్సోరి విద్యార్థుల ప్రతిభ

**90 శాతం ఫలితాలు సాధించిన విద్యార్థులు**

**విద్యార్థులను అభినందించిన కరస్పాండెంట్ ఆదిమల్ల గోపి**

**క్రైమ్ మిర్రర్, పాలకీడు :** పాలకవీడు మండల కేంద్రంలోని మౌనిక న్యూ మాంటిసోరి పాఠశాల విద్యార్థులు తెలంగాణ గురుకుల ప్రవేశ పరీక్షలో 90 శాతశీ ఉత్తీర్ణత సాధించి అద్భుతమైన ఫలితాన్ని నమోదు చేశారు. మంగళవారం సాయంత్రం విడుదలైన ఫలితాలలో ఈ ఘనవిజయం సాధించారని పాఠశాల కరస్పాండెంట్ ఆదిమల్ల గోపి ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఎంతో కష్టపడి శ్రమించి విజయం సాధించాలని తెలిపారు. పాఠశాలలో ప్రతి సంవత్సరం ఎంతోమంది విద్యార్థులను తెలంగాణ గురుకుల పాఠశాలకు పంపిస్తున్నామనీ విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారికి అవసరమైన మార్గదర్శకత అందిస్తూ, తెలంగాణ గురుకుల ప్రవేశ పరీక్షకు తగిన విధంగా సన్నిద్ధం చేసిన ఉపాధ్యాయుల కృషి అమోఘమని అభినందించారు. ఈ విజయాన్ని సాధించిన విద్యార్థులకు, సహకరించిన తల్లి దండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ విద్యార్థులను అభినందిస్తూ భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సౌజన్య, మమత, మనిషా, పద్మ, మణెమ్మ, సునీత, ఝాన్సీ, శివ, ఇమామ్ ,పద్మ తదితరులు పాల్గొన్నారు.

# సుబ్లేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వసుంధరకు ఉత్తమ ప్రతిభ అవార్డు

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** తిరుమలాయపాలెం మండలంలోని సుబ్లేడు గ్రామానికి చెందిన డాక్టర్ భి,వసుంధరకు విశిష్ట గౌరవం లభించింది. ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో ఆమెకు ఉత్తమ ప్రతిభ అవార్డు ప్రదానం చేయడం జరిగింది. ఈ అవార్డును జిల్లా క్షయవ్యాధి నివారణ అధికారి డాక్టర్ సుబ్బారావు చేతుల మీదుగా అందజేశారు. గ్రామీణ స్థాయిలో క్షయవ్యాధి (టిబి) నిర్మూలన కోసం సమర్థవంతంగా పనిచేసి, గ్రామస్థాయి ప్రజల్లో అవగాహన పెంపొందించడం, రోగుల గుర్తింపు మరియు చికిత్సలో చురుకైన పాత్ర పోషించినందుకు ఈ గౌరవం దక్కింది. ఈ సందర్భంగా మాజీ గ్రామ సర్పంచ్, మరియు ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ డాక్టర్ వసుంధర ను ఆమె సేవలను కొనియాడారు గ్రామ ప్రజల ఆరోగ్యానికి అంకితభావం పనిచేసినందుకు అభినందనలు తెలిపారు డాక్టర్ వసుంధర సేవలను అధికారులు ప్రశంసిస్తూ, ఆమె వంటి వైద్యులు గ్రామీణ ఆరోగ్య రంగానికి ఆదర్శంగా నిలుస్తారని తెలిపారు. ఈ సందర్భంగా సహచర వైద్యులు, ఆరోగ్య సిబ్బంది మరియు గ్రామస్థులు ఆమెకు అభినందనలు తెలియజేశారు.గ్రామీణ ఆరోగ్యాభివృద్ధికి కృషి చేసిన వసుంధరకు ఈ అవార్డు ప్రేరణగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తమైంది. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ ప్రజలు మరియు ప్రజా సంఘాల ఐక్యత కన్వీనర్ మందార ఇజ్రాయిల్ తాళ్ల మల్లయ్య, పల్లి జనార్దన్, ఖాన్ పార్టీ ఉపేందర్, గోపోజు రవికుమార్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు,

# ప్రభుత్వ ఉద్యోగులారా రాజ్యాంగబద్ధంగా వ్యవహరించండి



**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రభుత్వ ఉద్యోగులారా రాజ్యాంగబద్ధంగా వ్యవహరించండి బీఆర్ఎస్ నాయకులకు ఒక న్యాయం, అధికార పార్టీ నాయకులకు ఒకలా న్యాయం చేసే వైఖరిని మానుకోవాలని మణికొండ బీఆర్ఎస్ నాయకులు కోరారు. మున్సిపల్ అధికారులు పరిపాలన వ్యవస్థ పక్షపాతంగా, వివక్షతో వ్యవహరిస్తున్నట్లు గమనించడం అత్యంత ఆందోళనకరమన్నారు. గతంలో మణికొండ మున్సిపాలిటీ కమిషనర్, ప్రస్తుతం సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్, ప్రభుత్వ ఉద్యోగులుగా అవసరమైన తటస్థతను పాటించకుండా వ్యవహరిస్తున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన రాష్ట్ర స్థాయి నాయకుల ఫోటోలు ఉన్న ఫ్లెక్సీలను అత్యంత వేగంగా తొలగించడం, అందుకు విరుద్ధంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన ఫ్లెక్సీల విషయంలో ఆ ఉత్సాహం కనిపించడం లేదన్నారు. బీఆర్ఎస్ పార్టీ వీధి వ్యాపారులను మద్దతు ఇవ్వడంతో, ప్రతీకార భావంతో ఒక వికలాగుడి దుకాణాన్ని మాత్రమే కూల్చి వేయడం జరిగిందన్నారు. పక్కనే ఉన్న ఇతర దుకాణాలను మాత్రం వదిలి వేయడబం జరిగిందన్నారు. ఇటీవల అమృత్ పథకం కింద నెక్నాంపూర్ చిన్న చెరువు ఎస్‌టిపి పనులు ప్రారంభించిన కార్యక్రమంలో స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేలు హాజరు కానున్నను, ప్రస్తుతం ఎలాంటి అధికార ప్రోటోకాల్ హోదా లేని స్థానిక కాంగ్రెస్ నాయకులకు పెద్దపీఠ వేసి కార్యక్రమాన్ని, ఫోటో సెషన్‌ను డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు నిర్వహించారని సమాచారం అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు తటస్థంగా వ్యవహరించడం వారి ప్రధాన బాధ్యత కాగా ఈ చర్యలు రాజ్యాంగానికి విరుద్ధంగా ఒక నిర్దిష్ట రాజకీయ పార్టీకి మద్దతుగా వ్యవహరిస్తున్నారని స్పష్టమవుతుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ఎవరికైనా రాజకీయాల్లో పాల్గొనాలనుకుంటే తమ పదవులను విడిచి రాజకీయ దారిని ఎంచుకోవచ్చునన్నారు. కానీ ప్రభుత్వ అధికారులుగా ఉండి ఒక పార్టీకి కొమ్ము కాయడం, మద్దతు ఇవ్వడం ప్రజాస్వామ్య పద్ధతికి గొడ్డలి పెట్టని అభిప్రాయపడ్డారు. అందుకు విరుద్ధంగా పక్షపాత పరిపాలనను ఇలాగే కొనసాగిస్తే బీఆర్ఎస్ ప్రజాస్వామ్య మద్దతుతో నిరసనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సీతారం ధూళిపాళ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కుంభగళ్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్,బొమ్ము ఉపేంద్రనాద్‌రెడ్డి, అందె లక్ష్మణ్‌రావు, భానుచందర్, మాల్యాద్రినాయుడు, రాజేంద్రప్రసాద్, సుమనళిని, రఫీక్, నూకల మంజు తదితరులు పాల్గొన్నారు.



## మహిళా శక్తి భవన్ పనులు వేగవంతం చేయాలి: కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, మార్చి 25: (క్రైమ్ మిర్రర్) :** జిల్లాకేంద్రంలోని పాత మంచిర్యాలలో నిర్మాణంలో ఉన్న మహిళా శక్తి భవన్ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన ఆకస్మికంగా నిర్మాణ స్థలాన్ని సందర్శించి పనుల పురోగతిని సమీక్షించారు. మహిళల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం పలు పథకాలు అమలు చేస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. మహిళా సమాఖ్యల కార్యకలాపాలకు కేంద్రంగా నిలిచే ఇందిరా మహిళా శక్తి భవన్ నిర్మాణాన్ని నిర్దేశిత గడువులో పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు ఎటువంటి ఆలస్యం జరగకుండా అధికారులు క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. అవసరమైన సదుపాయాల కల్పనలో కూడా అలసత్వం వహించవద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# భక్తిమార్గం మనిషికి మానసిక ప్రశాంతతను ఇస్తాయి





**గండిపేట(క్రైం మిర్రర్):** దేవాలయాల అభివృద్ధికి తమవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు అందిస్తామని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. శంషాబాద్ మున్సిపలిటీ పరిధిలోని ఇంద్రానగర్ దొడ్డిలో శ్రీ ఆంజనేయ దేవస్థాన విగ్రహ ప్రతిష్టాపన, ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమాలు బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బండి గోపాల్‌యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆలయానికి చేరుకోని స్వామి వారిని దర్శించుకోని శాస్త్రోక్తంగా జరిగిన విగ్రహ ప్రతిష్టాపన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పూజా అనంతరం ఎమ్మెల్యేకి ఆలయ కమిటీ సభ్యులు, బండి గోపాల్‌యాదవ్ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ భక్తి మార్గం మనిషికి మానసిక ప్రశాంతతను ఇస్తుందన్నారు. ఇంద్రానగర్ దొడ్డిలో ఇంతటి అద్భుతమైన దేవాలయాన్ని నిర్మించడం అభినందనీయమన్నారు. కాలనీ ప్రజలందరికీ ఆ ఆంజనేయ స్వామి ఆశీస్సులు ఉండాలనా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కౌన్సిలర్లు, ఆలయ కమిటీ ప్రతినిధులు, భక్తులు, కాలనీల వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సినిమా చూసేందుకు వచ్చి ఘర్షణ

**గండిపేట(క్రైం మిర్రర్):** అత్తాపూర్ ఈశ్వర్ థియేటర్‌లో సినిమా చూసేందుకు వచ్చిన ఇరు కుటుంబాలు ఘర్షణకు దిగాయి. ప్రస్తుతం థియేటర్‌లో ధురంధర్ సినిమా నడుస్తుంది. మంగళవారం సెకండ్ షో చూసేందుకు వచ్చిన రెండు కుటుంబాలు హాల్‌లోకి వచ్చారు. ఒక కుటుంబం ముందు, మరో కుటుంబం వెనక సీట్లల్లో కూర్చున్నారు. వెనక ఉన్న కుటుంబ సభ్యులు ముందు కూర్చున్న వారి సీటుపై కాలు వేశారనే నేపంతో దూషణకు దిగారు. దీంతో ఇరు కుటుంబాలు ఘర్షణ పడ్డారు. థియేటర్ యజమానులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు అక్కడకు చేరుకోని ఇరు కుటుంబాలను సముదాయించి స్టేషన్‌కు తరలించారు.

## ఘనంగా ఆభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన

**గండిపేట(క్రైం మిర్రర్):** శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఇంద్రరెడ్డి కాలనీలో అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా జరిగింది. శంషాబాద్ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్‌యాదవ్ రెండు సంవత్సరాల నుంచి ఈ దేవాలయం గురించి చాలా కృషి చేసి నిర్మాణం పూర్తి చేశారు. ఈ పూజల్లో చంద్ర న్యూస్ రంగారెడ్డి జిల్లా ఇంచార్జీ, జర్నలిస్ట్ శ్రావణ్‌గౌడ్ సతీసమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# స్వాధీనం చేసుకున్న నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ ధ్వంసం



**గండిపేట(క్రైం మిర్రర్):** శంషాబాద్ ఎక్సైజ్ అధికారులు భారీగా స్వాధీనం చేసుకున్న నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్‌ను ధ్వంసం చేశారు. గత ఆరు నెలల్లో శంషాబాద్ ఎయిర్‌పోర్టు ద్వారా ఢిల్లీ, గోవా తదితర ప్రాంతాల నుంచి అక్రమంగా తరలించిన మద్యంపై 103 కేసులు నమోదు చేసి 6859 మద్య బాటిళ్లు(3077 లీటర్లు), 44 బీర్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ మద్యం విలువ సుమారు 60 లక్షలు ఉంటుందన్నారు. శంషాబాద్ ఎక్సైజ్ స్టేషన్ వద్ద అధికారులు రోలర్‌తో తొక్కించి ధ్వంసం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ పి.దశరథ్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ కృష్ణప్రియ, శంషాబాద్ ఎక్సైజ్ సీఐ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి అక్రమంగా మద్యం తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.